క్లుప్తంగా

రేపు సామాజిక తనిఖీ ప్రజా వేదిక

సామర్లకోట: మండల పరిధిలోని ఉపాధి హామీ పనులకు సంబంధించి 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్నట్టు ఉపాధి హామీ ఏపీఓ ప్రభాకరరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకూ జరిగిన, జరుగుతున్న పనులకు సంబంధించి రాష్ట్ర, జిల్లా సోషల్ ఆడిట్ బృందాలు గత నెల 26వ తేదీ నుంచి ఈనెల 14వ తేదీ వరకూ నిర్వహించారు. తుది నివేదిక సమర్పించి ప్రజావేదికపై చర్చించనున్నారు. కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధి హామీ జిల్లా అధికారులు, ఎంపీడీఓ కె.హిమామహేశ్వరి, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు పాల్గొంటారని చెప్పారు.

వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలిగా రూప



సేపెని రూప

సామర్లకోట: వైఎస్సార్ సీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా సేపెని రూప ఎంపికయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ కన్వీనర్ దవులూరి దొరబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రూప ఉత్సాహంగా పాల్గొనడంతో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నుంచి అనుమతి లభించిందన్నారు. మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన రూపను కౌన్సిలర్ సురేష్, మాజీ సొసైటీ అధ్యక్షుడు మేకా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు మద్దాలి శ్రీను పలువురు అభినందించారు.

కుల, సామాజిక బహిష్కరణ లేదు



కోనపాపపేటలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న పోలీసులు

కొత్తపల్లి: గ్రామాల్లో కుల, సామాజిక బహిష్కరణ అనేది లేదని ఎస్సై వెంకటేష్ అన్నారు. మండలంలోని పొన్నాడ శివారు కోనపాపపేటలో నాలుగు కుటుంబాలను గ్రామం, కులం నుంచి బహిష్కరించినట్టు వాల్ పోస్టర్లు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో శనివారం పోలీసులు గ్రామంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఎటువంటి బహిష్కరణ లేదని మైక్‌లో ప్రచారం చేశారు.

లోక్ అదాలత్‌లో 273 కేసుల పరిష్కారం



పెద్దాపురంలో లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి చంద్రమౌళీశ్వరి

పెద్దాపురం: స్థానిక కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ స్థాయి లోక్ అదాలత్‌లో 273 కేసులు పరిష్కరించినట్లు ఏడో అదనపు జిల్లా జడ్జి చంద్రమౌళీశ్వరి తెలిపారు. శనివారం స్థానిక కోర్టు మూడు బెంచ్‌ల్లో న్యాయమూర్తులు దీపా దివ్యకృప, హర్షవర్ధన్ లోక్ అదాలత్ కేసులను పరిష్కరించారు. 273 కేసులు పరిష్కరించగా రూ.రూ.94,44,359 వచ్చినట్టు తెలిపారు. సివిల్ కేసులు 24కు గాను రూ.51,65,000, క్రిమినల్ కేసులు 119 గాను రూ.37,500, రెండు మోటారు వాహనాల ప్రమాదాల కేసులకు రూ.32,40,000, ప్రిలిటిగిషన్ బ్యాంక్ కేసులు 12కి గాను రూ.2,28,000, బీఎస్ఎన్ఎల్ కేసులు నాలుగురి గాను రూ.5,796, మనోవర్తి కేసులు రెండు, సారా కేసులు 110కి గాను రూ.7,68,063 వెరసి 273 కేసులకు గాను రూ.94,44,359 పరిష్కరించినట్లు జడ్జి జి.చంద్రమౌళీశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం నాయకులు నూతలపాటి అప్పలకొండ, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
ఇరిగేషన్ జేఈ	83310 75078

రాకపోకల్లో జాగ్రత్త సుమీ!

- వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి
- మైనర్లు డ్రైవింగ్ చేస్తే వాహనాల సీజ్
- రోడ్డు భద్రతా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
- ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు



రోడ్డు భద్రతా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ



పోలీస్ స్టేషన్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తున్న పోలీస్ సిబ్బంది

పెద్దాపురం: రహదారి ప్రమాదాల నివారణకు పెద్దాపురం పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. పెద్దాపురం నియోజకవర్గంలో సామర్లకోట, పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వాహనాలు అతి వేగంగా రావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో పెద్దాపురం ఎస్డీపీఓ శ్రీహరి, సీఐ టి.క్రాంతికుమార్, ఎస్ఐ మౌనిక ఆధ్వర్యంలో ప్రధాన రహదారుల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేశారు.

మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి..!

పెద్దాపురం నియోజకవర్గంలో సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఇటీవల పిల్లల సరదాలను దృష్టిలో పెట్టుకుని మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మైనర్లు కొత్తగా వాహనాలు నడుపుతూ పరిమితికి మించి వేగంగా డ్రైవ్ చేస్తున్నారు. అటువంటి సమయంలో రోడ్డు ప్రమాదాలు జరిగి మృత్యువాత పడే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు 18 సంవత్సరాలు పైబడి, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తులు మాత్రమే వాహనాలు నడపాలని సూచిస్తున్నారు. మొదటి సారి వాహనం నడుపుతూ పట్టుబడితే రూ.535 జరిమానా, రెండోసారి పట్టుబడితే జరిమానాతో పాటు వాహనం సీజ్ చేసి కోర్టులో హాజరు పరుస్తారు. వాహనదారుడు మద్యం తాగినట్లు కోర్టులో రుజువైతే రూ.12 వేలు జరిమానా, జైలు శిక్ష విధిస్తున్నారు.

నిబంధనలు పాటించని వారిపై చర్యలు

వాహన చోదకులు వద్ద రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ లేని వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. ఆటోల్లో మితిమీరిన ప్రయాణికులను ఎక్కించినా, మారకద్రవ్యాలు, మత్తు పదార్థాలు తరలించినా నేరమని ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తున్నారు. రోడ్డు జాతీయ రహదారుల వెంబడి ఉన్న దాబాల వద్ద వాహనాలు నిలిచిపోకుండా ట్రాఫిక్‌ను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నారు.

బ్లాక్ స్పాట్స్ వద్ద చర్యలు

పెద్దాపురం-సామర్లకోట జాతీయ రహదారిపై ఉన్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వేగంగా వచ్చే వాహనాల వల్ల ద్విచక్ర వాహనదారులు, కాలినడక వెళ్లే వారు తరచూ ప్రమాదాలు బారిన పడే అవకాశం ఉంటుంది. దీంతో వాహనాల వేగం తగ్గించేందుకు బ్లాక్ స్పాట్స్ వద్ద బార్ గేట్లను అమర్చారు.

అవగాహన కల్పిస్తున్నాం



రోడ్డు భద్రతా చట్టాలపై ప్రతి రోడ్డు వినియోగదారులకు అవగాహన కలిగిస్తున్నాం. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నాం. మైనార్టీ తీరని పిల్లలకు మోటారుసైకిళ్లు ఇచ్చిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. ఎప్పటికప్పుడు మైనర్లకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వ్యక్తులు మాత్రమే వాహనాలు నడపాలి, ప్రభుత్వ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహన చోదకులు వాహనాలు నడిపే సమయంలో హెల్మెంట్ ధరించాలి. హెల్మెంట్ లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తున్నాం.

– మౌనిక, ఎస్ఐ, పెద్దాపురం

సీజీఎం వార్షికోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



క్రిస్మస్ వేడుకల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సుదీప్, సత్యానందం, వీరబాబు

పెద్దాపురం: ఈ నెల 17వ తేదీన నిర్వహించే క్రిష్టియన్ గాస్పల్ మినిస్ట్రీస్ (సీజీఎం) వార్షికోత్సవ వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకుడు నంగిన శామ్యూల్ సుదీప్ అన్నారు. మండలంలోని తిరుపతి క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరంలో శనివారం క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరం వ్యవస్థాపకులు నంగిన సత్యానందం, శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సుదీప్ మాట్లాడుతూ సేవా పరిచర్యను ప్రారంభించి 12వ వార్షికోత్సవం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆంధ్రా, ఒడిశా, ఛతీస్‌ఘడ్, కర్నాటక, తెలంగాణా రాష్ట్రాల పరిధిలో సుమారు రెండు వేలకు పైగా ఏజెన్సీ తండాల్లో నిరుపేదలకు వైద్య, వస్త్ర, దానం చేసి సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 17వ తేదీన నిర్వహించే సీజీఎం వార్షికోత్సవంలో కృష్ణా జిల్లా పెదలంక హోలీ టీం డైరెక్టర్ జాన్ మంగాచార్యులు దైవ ప్రసంగాన్ని అందిస్తారన్నారు. క్రిస్మస్ వేడుకలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అనంతరం ఆయా క్రిస్మస్ వేడుకల కరపత్రాలను వారు ఆవిష్కరించారు.

అరుణోదయ వేడుకకు తరలిన రైతు కూలీలు



అరుణోదయ వసంతాల వేడుకల్లో ప్రసంగిస్తున్న వీరాంజనేయులు

పెద్దాపురం: తెలంగాణలోని బార్లింగపల్లిలో జరిగిన అరుణోదయ 50 వసంతాల వేడుకలకు శనివారం ఏపీలోని పెద్దాపురం మండలం పులిమేరు గ్రామం నుంచి భారీ సంఖ్యలో రైతు కూలీలు తరలివెళ్లారు. అరుణోదయ ఉద్యమ నాయకులు విమలక్క ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 50 ఏళ్లుగా అనేక ఆటుపోట్లను ఎదుర్కొని భూమి కోసం, భుక్తి కోసం, హక్కుల కోసం సాగిన కార్మికుల, కర్షకుల పోరాటాల్లో క్రియాశీలకంగా పని చేసి యాభై ఏళ్ల వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. తొలుత అరుణోదయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏపీ నుంచి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వల్లూరి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకుళం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55

వైభవంగా దత్తాత్రేయస్వామి గ్రామోత్సవం

- స్వామివారికి విశేష పూజలు
- పిఠాపురంలో మార్మోగిన దత్తనామం



పిఠాపురంలో దత్త స్వాముల గ్రామోత్సవం

పిఠాపురం: దత్తాత్రేయుని జన్మస్థలంగా పేరొందిన పిఠాపురం శనివారం దత్తనామంతో మార్మోగింది. పట్టణంలో దత్త జయంతోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా స్థానిక పాదగయక్షేత్రంలో వెలసిన దత్తాత్రేయస్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వేలాది మంది దత్త స్వాములు, అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం పాదగయ పుష్కరిణిలో స్వామివారి తెప్పోత్సవం కనుల పండువగా నిర్వహించగా వందలాది మంది భక్తులు తిలకించి తరించారు.

శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానంలో..


స్థానిక శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానంలో స్వామి వారికి పూలంగి సేవ, బిల్వార్చన, పూర్ణాహుతి నిర్వహించారు. శ్రీపాదశ్రీవల్లభ మహా సంస్థానంతో పాటు అనఘాదత్త క్షేత్రం, శ్రీగోపాల్‌బాబా ఆశ్రమం వంటి పుణ్య క్షేత్రాల్లో దత్త జయంతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దత్త దీక్షలు చేపట్టిన స్వాములు పిఠాపురం పట్టణంలో గ్రామోత్సవం నిర్వహించారు. స్వామి వారికి ఇరుముడులు సమర్పించి దీక్షలు విరమించారు.

నేడు దత్త జయంతి వేడుకలు

సామర్లకోట: దత్తాత్రేయ స్వామి ఆలయాల్లో ఆదివారం దత్త జయంతి నిర్వహించడానికి జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా స్థానిక పంచారామ క్షేత్రంలోని ఉప ఆలయమైన దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నట్టు శనివారం ఈఓ బళ్ల నీలకంఠం తెలిపారు. పూజలు అనంతరం స్వామి వారికి పట్టు వస్త్రాల అలంకరణ, భక్తులకు ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. అదేవిధంగా స్థానిక ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఉన్న దత్తాత్రేయస్వామి ఆలయంలోను, స్టేషన్ సెంటర్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్వామికి అభిషేకాలు, హోమాలు జరుగుతాయని ఆలయ కమిటీ నాయకులు తెలిపారు. ఈ మేరకు స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేశారు.



విశేష అలంకారంలో శ్రీపాద శ్రీవల్లభ స్వామివారు



సామర్లకోట పంచారామ క్షేత్రం ఆలయంలోని దత్తాత్రేయస్వామి

ప్రసన్నాంజనేయస్వామికి పూజలు



ఆంజనేయస్వామికి అభిషేకాలు చేస్తున్న అర్చకుడు

సామర్లకోట: స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త చంద్రభట్ల పతాంజలిశాస్త్రి ఆధ్వర్యంలో ఆలయంలో నిర్వహిస్తున్న హనుమద్వ్రతాలలో భాగంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సుందరకాండ పారాయణ, సాయంత్రం గణపతి, నవగ్రహ, శతరుద్రీయ హోమాలు నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

సీపీఎం జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

పెద్దాపురం: ఈ నెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఎం) కాకినాడ జిల్లా 24వ మహాసభలు విజయవంతం చేయాలని సీపీఎం పెద్దాపురం మండల కార్యదర్శి డి.క్రాంతికుమార్ పిలుపునిచ్చారు. స్థానిక వరహాలయ్యపేట యాసలపు సూర్యారావు భవనంలో శనివారం సిరిపురపు శ్రీనివాస్ అధ్యక్షతన సీపీఎం విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ భవిష్యత్ పోరాటాలకు మహాసభ రూపకల్పన చేస్తుందన్నారు. మూడేళ్ల కాలంలో సీపీఎం చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. మూడు రోజుల పాటు నిర్వహించే మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నీలపల సూరిబాబు, డి.సత్యన్నారాయణ, డి.కృష్ణ, కేదారి నాగు, అప్పన్న, రాంబాబు, మరిడయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



సమ్మెలో పాల్గొన్న సామర్లకోట మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు

సామర్లకోట: మున్సిపాలిటీ పరిధిలోని ఇంజినీరింగ్ విభాగంలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం ఆరో రోజుకు చేరింది. ఇంజినీరింగ్‌శాఖలో పని చేస్తున్న టెక్నికల్ కార్మికులకు రూ.29,200, నాన్‌టెక్నికల్ కార్మికులకు రూ.24,500 చెల్లించాలని, 15 సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వీరికి ఇప్పటికే కార్మికులకు మున్సిపల్ వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు, పార్టీ పెద్దాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబులు మద్దతు తెలియజేసి సంఘీభావం తెలిపారు. మున్సిపల్ ఆర్డీ సూచన మేరకు సమ్మె చేస్తున్న కార్మికులలో కొంత మంది మున్సిపాలిటీలో ముఖ్య విభాగాలైన తాగునీరు, లైటింగ్‌లో విధులకు హాజరు అయ్యారని ఔట్‌సోర్సింగ్ కార్మిక సంఘ అధ్యక్షుడు వుండవిల్లి రామరాజు తెలిపారు. ఈనెల 18న కార్మికుల సమస్యలపై చర్చిస్తామని హామీ ఇవ్వడంతో కొంత మంది విధులకు హాజరవుతారని చెప్పారు. చర్చలు జయప్రదం కాకపోతే సమ్మె కొనసాగుతుందన్నారు.

ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికలు



కొత్తపల్లిలో నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న రైతులు, ప్రజాప్రతినిధులు

కొత్తపల్లి: మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. ఆరు నీటి సంఘాలకు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొమరగిరి నీటిసంఘం అధ్యక్షుడిగా కఠారి రాజుబాబు, ఉపాధ్యక్షుడిగా తోట ప్రసాద్, కొత్తపల్లి నీటిసంఘం అధ్యక్షుడిగా తలారి వెంకట త్రిమూర్తులు, ఉపాధ్యక్షులుగా కె.నాగవరలక్ష్మి, యండపల్లి నీటిసంఘం అధ్యక్షుడిగా మురాలశెట్టి సునీల్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా జ్యోతుల లక్ష్మణ్ కుమార్, ఇసుకపల్లి నీటిసంఘం అధ్యక్షుడిగా నడింపల్లి సత్యనారాయణ రాజు, ఉపాధ్యక్షుడిగా చెరుకూరి నాగబాబు, రమణక్కపేట నీటిసంఘం అధ్యక్షుడిగా పెనుమల్ల కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా మారాలశెట్టి సత్తిబాబు, నాగులపల్లి నీటిసంఘం అధ్యక్షుడిగా అనిశెట్టి సత్యనందరెడ్డి, ఉపాధ్యక్షుడిగా చింతపల్లి సూర్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందించారు.